పోరాట యోధురాలు ఐలమ్మ

- కలెక్టర్ విజయేందిర, ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి
- చాకలి ఐలమ్మకు ఘననివాళి

మహబూబ్‌నగర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ విజయేందిర, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 10: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మావతీకాలనీ గ్రీన్‌బెల్ట్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి హాజరై ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ ఆనంద్‌గౌడ్, షబ్బీర్ అహ్మద్, బీసీ సంక్షేమశాఖాధికారి ఇందిర, పురుషోత్తం, దుర్గేశ్, పాండు, దశరథ్ పాల్గొన్నారు. కాగా జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ చౌరస్తాలో రజకక్రాంతి సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. బీసీ సమాజ్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌సాగర్, దోబీ జాతీయ కన్వీనర్ శ్రీనివాస్, రాజు, శివన్న, నాగరాజు పాల్గొన్నారు.

ఐలమ్మ సేవలు మరువలేనివి

మక్తల్, సెప్టెంబర్ 10 : పోరాట యోధురాలు ఐలమ్మ సేవలను ఎప్పటికీ మరువలేనివని రజకసంఘం అధ్యక్షుడు హనుమంతు అన్నారు. ఆమె వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వీరవనిత చాకలి ఐలమ్మ

మాగనూర్, సెప్టెంబర్10 : మండల కేంద్రంలో ఐలమ్మ వర్ధంతిని రజకసంఘం అధ్వర్యంలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షుడు వాబయ్య, మాజీసర్పంచులు, వార్డుమెంబర్లు, నవీన్ కుర్మార్, బాలప్ప. శివాజీ పటేవ్ పాల్గొన్నారు.

కృష్ణ మండలంలో..

కృష్ణ, సెప్టెంబర్ 10 : ఐలమ్మ వర్ధంతిని మండలంలో నిర్వహించారు. మండలకేంద్రంలో రజకసంఘం ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

అడ్డాకుల మండలంలో

మూసాపేట(అడ్డాకుల), సెప్టెంబర్ 10: అడ్డాకుల మండలంలోని కందూరులో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, మనోహర్, రాములు, బుచ్చగౌడ్, మధు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలో పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మైబు, బాలరాజు, సతీశ్, నాగరాజు, మహేందర్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, సెప్టెంబర్ 10: మండలంలోని అన్నాసాగర్ రైతు వేదికలో సీఐటీయూ నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి కిల్లె గోపాల్, జిల్లాఉపాధ్యక్షుడు కురు మూర్తి, కార్యదర్శి కురుమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

జడ్చర్లలో..

జడ్చర్ల, సెప్టెంబర్ 10: పట్టణ రజకసంఘం ఆధ్వర్యంలో బాలాజీనగర్, సిగ్నల్‌గడ్డలోని తాసీల్దార్ కార్యాలయం ఎదుట ఐలమ్మ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు శివకుమార్, గౌరవాధ్యక్షుడు లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు శేఖర్, రాజు, నర్సింహులు పాల్గొన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, సెప్టెంబరు 10: మండల కేంద్రంలోని ప్రధాన కూడళిలో రజక, బీసీ సంఘాలు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రామయ్య, భాస్కర్, యాదయ్య, తిరుపతి, రాములు, జంగయ్య, ఎమ్మార్పీస్ నాయకులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్ మండలంలో..

మహ్మదాబాద్, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలో రిటైర్డు ఉపాధ్యాయులు రాములు ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం రాష్ట్ర సభ్యుడు అనంతయ్య గుప్తా, కుర్వ కృష్ణ పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలోని ఇందిరా గాంధీచౌరస్తాలో రజక సంఘం నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రజకసంఘం నాయకులు బుచ్చన్న, చిన్నబాలు, కొండన్న, భాస్కర్, మోహన్, అఖిలపక్ష నాయకులు వీరన్న, బసంత్, దండురాములు, చంద్రశేఖర్, రామకృష్ణ, వెంకటేశ్‌గౌడ్, రవి గౌడ్, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, సెప్టెంబర్ 10: ధన్వాడ రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని బస్టాండ్‌వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, మాధవరెడ్డి, ఉమేశ్ కుమార్, సదాశివరెడ్డి, గోవర్ధన్ గౌడ్‌పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట, సెప్టెంబర్ 10: జిల్లాకేంద్రంలో మంగళవారం ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళర్పించారు. కార్యక్రమంలో సాయిణ్ణ, రాములు కృష్ణ, పాల్గొన్నారు.

చిన్నచింతకుంట మండలంలో..

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), సెప్టెంబర్ 10: మండల కేంద్రంలో మంగళవారం రజక సంఘం నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మక్తల్‌లో ఐలమ్మ వర్ధంతి పాల్గొన్న రజకసంఘం నాయకులు

నారాయణపేటలో నివాళులర్పిస్తున్న నాయకులు

జడ్చర్లలో నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

రోగితో సమస్యను తెలుసుకుంటున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మద్దూర్ (కొత్తపల్లి), సెప్టెంబర్10: సమయపాలన పాటిస్తూ నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మద్దూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రోజుకు ఎంతమంది పేషేంట్లు వస్తున్నారని ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. కేంద్రానికి వచ్చిన రోగులతో ఆరోగ్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఎంతమంది మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్‌ఎంలు ఎంతమంది ఉన్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో అన్ని విభాగాలను పరిశీలించారు. రెండు రోజుల కిందటే దవాఖానకు కొత్తగా నలుగురు వైద్యులు నియామకమైనట్లు ఓ వైద్యురాలు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల గదిని చూసి రోగులతో మాట్లాడారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని మక్తల్‌కు తీసుకెళ్లారని, తిరిగి మద్దూర్ ఆస్పత్రికి తెప్పించాలని రోగుల బంధువులు కలెక్టర్‌ను కోరడంతో సానుకూలంగా స్పందించారు.

విద్యార్థుల భవిష్యత్తుకోసమే విరాళాలు

మక్తల్, సెప్టెంబర్ 10 : కేసీఆర్ ప్రభుత్వంలో మక్తల్‌కు మంజూరైన డిగ్రీ కళాశాలలో కాంగ్రెస్ ప్రభుత్వం వసతులు కల్పించకపోవడాన్ని నిరసిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం విరాళాల సేకరిస్తున్నామని ఉమ్మడిజిల్లా బీఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు తిమ్మన్న అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మక్తల్‌లో డిగ్రీ కళాశాల లేక విద్యార్థుల ఉన్నత చదువు మధ్యలో ఆగిపోతుందని అప్పటి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి కేసీఆర్‌తో చర్చించి కళాశాలను మంజూరు చేయించారన్నారు. ఈ సందర్భంగా మక్తల్‌లో పలువురితో విరాళాలు సేకరించి మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. విరాళాలు అందజేసిన వారిలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మీరెడ్డి, ఏఎస్సై కథలప్ప, మధుసూదన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామ్మోహన్, రాములుగౌడ్, రాజశేఖర్, సూర్య ప్రకాశ్‌గుప్తా, శ్రీకాంత్ సహకరించారు. తన వంతుగా రూ.30వేలు అందజేశానన్నారు.

పాఠశాల భవనాన్ని ఏర్పాటు చేయాలి

మక్తల్, సెప్టెంబర్ 10 : పాఠశాలకు భవనాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని ఆయన నివాసగృహంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల గ్రామంలో ప్రభుత్వపాఠశాల నూతన భవనాన్ని నిర్మించాలన్నారు. గతంలో పాఠశాలకు కేసీఆర్ ప్రభుత్వం నిధులను మంజూరు చేసినప్పటికీ నేటివరకు నిర్మించలేదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి తప్పకుండా పాఠశాల భవన నిర్మాణం వెంటనే పారంభించే విధంగా చర్యలు చేపడతానన్నారు.

ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మక్తల్, సెప్టెంబర్ 10 : మైనార్టీ గురుకుల పాఠశాలలో ఔట్‌సోర్సింగ్ కింద ఉపాధి పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎలిజబెత్ రాణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో టీజీటీ సైన్స్, టీజీటీ ఇంగ్లీష్, పీజీ ఫిజికల్ సైన్స్, పీజీటీ సోషల్ పోస్టులకు డిగ్రీ, బీ ఎడ్‌లో 50శాతంపై మార్కుల కన్నా ఎక్కువ ఉన్నవారు ఈనెల 13వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

రైతుభరోసా ఎప్పుడిస్తారు..?

కృష్ణ. సెప్టెంబర్ 10: మరో20 రోజుల్లో వానాకాలం సీజన్ ముగుస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక్కటైన రైతు భరోసా రూ.7,500 ఇంకెప్పుడు ఇస్తారని మండల బీఆర్ఎస్ యువనాయకుడు భీమ్, మాజీసర్పంచ్ అమరేష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతు భరోసాతో పాటు రుణమాఫీ సక్రమంగా అమలు చేయాలని కోరారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

మూసాపేట(అడ్డాకుల), సెప్టెంబర్ 10: అడ్డాకుల ఎస్సీ కాలనీకి చెందిన మునగల రవి విద్యుదాఘాతంతో ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న 2008-09 బ్యాచ్ అడ్డాకుల జెడ్పీ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని రూ.50,400నగదును పోగు చేశారు. మంగళవారం రవి భార్య, కుమారుడి పేరుపై పోస్టాఫీసులో జమ చేసి అందుకు సంబంధించిన పత్రాలను రవి భార్యకు అందజేశారు. కార్యక్రమంలో పవన్‌కుమార్‌యాదవ్, మరళి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మూసాపేట(అడ్డాకుల), సెప్టెంబర్ 10: మండలంలోని పెద్దమునగల్‌చేడు చెందిన ఖాజా కుటుంబానికి హోటల్ నిర్వాహణకు అవసరమైన ఆర్థికసాయాన్ని మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. ఖాజా కుటుంబం ఆర్థిక ఇబ్బందులను గ్రామస్తులు రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. హోటల్ నిర్వహించుకునేందుకు పంపించిన రూ.5వేల నగదును నాయకులు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీవైస్ఎంపీపీ ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఈ పంచాయతీ కార్యదర్శి మాకొద్దు'

కృష్ణ, సెప్టెంబర్ 10: మండలంలోని కున్సి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి సోమనాథుని బదిలీ చేయాలని గ్రామస్తులు కలెక్టర్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. 18ఏండ్లుగా మండలంలో పలుగ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ బంధువులు, అధికారుల అండదండలతో అవినీతికి పాల్పడుతున్నాడన్నారు. కొత్తకార్యదర్శిని నియమించాలని ఎంపీడీవో జానయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అశోక్‌గౌడ్, హనుమంతు, నర్సప్ప, సాయిబన్న పాల్గొన్నారు.

మానసిక రోగులకు చికిత్స అందించాలి

మానసిక రుగ్మతలపై అవగాహన అనంతరం వైద్య విద్యార్థులు

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 10: మానసిక రోగులను గుర్తించి, వారికి సమయానుకూలంగా తగిన చికిత్స చేయడం, ఆత్మహత్యలను నివారించాలని మానసిక వైద్య విభాగ ఛీఫ్ డా.అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎస్వీఎస్ మెడికల్ కళాశాలలో ప్రపంచ ఆత్మ హత్యల నిరోధక దినోత్సవం సందర్భంగా మానసిక వైద్య విభాగం ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యం, ఆత్మ హత్యల నిరోధంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల విద్యార్థులు మైమ్ ప్రదర్శనతో మానసిక సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు ఎదుర్కొనే భావోద్వేగాలు, సాయం కోరడం ఎంత ముఖ్యమో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ మెడికల్ కళాశాల రెసిడెంట్ డైరెక్టర్ రామ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జోషి వైద్యులు, పీజీ, యూజీ విద్యార్థులు పాల్గొన్నారు.

కోతకు గురైన కెనాల్‌గండిని పూడ్చాలి

మక్తల్, సెప్టెంబర్ 10 : చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో లెవెల్‌లెస్ట్ కెనాల్ కోతకు గురై కెనాల్ కింద రైతుల పంటపొలాలు వరదనీటిలో మునిగిపోతున్న అధికారులు పట్టించుకోవడం లేదని రైతు కూలీ సంఘం నాయకులు భగవంతు అన్నారు. మంగళవారం సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి మండలంలోని దాసరి దొడ్డి శివారులో కోతకు గురైన లెవెల్‌లెస్ట్ కెనాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడానికి ఒకటే పనిచేస్తుందని, కెనాల్‌తెగి చాలా రోజులు గడుస్తున్నప్పటికీ కెనాల్‌గండిని పూడ్చడంలో అధికారులు ఇటు ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి వల్ల కెనాల్‌కింద ఉన్న రైతులపొలాలు వరదనీటిలో మునిగిపోయిన

కెనాల్ నుంచి పొలాల్లోకి వరదనీరు పోతున్న దృశ్యం

పొలాలపాలవుతున్న అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లినా చొరవ చూపకపోవడం వల్ల వరద నీరుపక్కనే ఉన్న పంట పొలాల్లోకి రావడం వల్ల రైతులు ఆరుగాలం కష్టపడి సాగుచేసు కున్న పంటలన్నీ నీటిపాలవుతున్నాయని ఆవేదనవ్యక్తం చేశారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

చెరువుగండికి మరమ్మతు

మూసాపేట, సెప్టెంబర్ 10: మండలంలోని పొల్కంపల్లి ఊర చెరువు సోమవారం రాత్రి గండి పడింది. విషయం గ్రామస్తులు గమనించి స్థానిక మాజీ సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఆయన వెంటనే హిటాచీ, టిప్పర్ల సహాయంతో మట్టిని తీసుకొచ్చి గండిని పూడ్పించారు. అయితే విషయం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి తెలియడంతో ఆయన మండలపార్టీ నాయకులకు సమాచారం అందజేసి వెంటనే వెళ్లి మరమ్మతులు చేయించాలని సూచించడంతో పార్టీ మండలాధ్యక్షుడు లక్ష్మీనర్సింహాయాదవ్, మాజీ జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మధూ యాదవ్, నర్సింహులు గౌడ్‌తోపాటు పలువురు చెరువు వద్దకువెళ్లి అర్ధరాత్రివరకు చెరువుకట్టకు మరమ్మతు చేయించారు.

పంటనష్టం ప్రకటించాలి

దామరగిద్ద, సెప్టెంబర్ 10: ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం నాయకులు తాయప్ప మాట్లాడారు. కార్యక్రమంలో నర్సప్ప, చిన్నయ్య, నర్సింహులు, ఆశప్ప, మండల రైతులు పాల్గొన్నారు.

మాజీమంత్రి లక్ష్మారెడ్డికి పరామర్శ

మాజీమంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శిస్తున్న ప్రజలు

కంటతడి పెట్టుకుంటున్న లక్ష్మారెడ్డి

జడ్చర్ల, సెప్టెంబర్ 10: మాజీమంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతాలక్ష్మారెడ్డి సోమవారం రాత్రి కన్నుమూశారు. ఆమె పార్థివదేహాన్ని లక్ష్మారెడ్డి స్వగ్రామ: నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలంలోని ఆవంచకు తీకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్‌శ్రేణులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్చర్ల కోర్టు న్యాయవాదులు తదితరులు ఆవంచకు చేరుకొని శ్వేతాలక్ష్మారెడ్డి పార్థివ దేహంపై పుష్పాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని పరామర్శించారు. అందరినిచూసి లక్ష్మారెడ్డి కన్నీరుపెట్టుకున్నారు. నివాళులర్పించిన వారిలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్లు గోవర్ధన్‌రెడ్డి, శోభా గోవర్ధన్‌రెడ్డి, యాదయ్య, ప్రశాంత్‌రెడ్డి, నాగిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మురళి, ఇంతి యాజ్‌ఖాన్, న్యాయవాదులు జంగయ్య, యాదిరెడ్డి, విశ్వేశ్వర్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, సెప్టెంబర్ 10: శ్వేతాలక్ష్మారెడ్డి మృతికి బాలానగర్, రాజాపూల్ మండలాల్లోని బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. ఆవంచలో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జీసీసీ మాజీ చైర్మన్ వాల్యానాయక్, శ్రీనివాసరావు, వెంకటాచారి, జిల్లా గిరిజన నాయకులు లక్ష్మణ్‌నాయక్, మాజీఎంపీపీ కమల, మాజీ జెడ్పీటీసీ కల్యాణి, మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శివానందరెడ్డి, యాదగిరి గౌడ్‌తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, సెప్టెంబర్ 10: శ్వేతారెడ్డి అకాల మరణం తీరనిలోటని, ఆమెమృతికి బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, గౌని శ్రీనివాసులు, సత్యానారాయణగౌడ్, సునీల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బాలరాజు, శాంతికుమార్, మల్లేశ్‌గౌడ్ సంతాపం తెలిపారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, సెప్టెంబర్10: మండలంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శ్వేతారెడ్డి మృతివార్త తెలుసుకున్న నాయకులు, కార్యకర్తలు సంతాపం ప్రకటించారు. హుటాహుటిన ఆవంచకు చేరుకొని శ్వేతారెడ్డి పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు అనంతయ్య, శీనయ్య ఉన్నారు

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, సెప్టెంబర్ 10: మండలకేంద్రంలోని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై శ్వేతాలక్ష్మారెడ్డి చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. పెద్ద సంఖ్యలో అంత్యక్రియలకు తరిలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్, నాయకులు సుధా బాల్‌రెడ్డి, జంగిరెడ్డి, బాలు, నారాయణరెడ్డి, జైపాల్‌రెడ్డి, భిక్షపతి తదితరులు ఉన్నారు.

మిడ్జిల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

శ్వేతాలక్ష్మారెడ్డి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు

హన్వాడ, సెప్టెంబర్ 10: మండలంలోని చిన్నదర్పల్లి శివారులోని చిర్మల్‌కుచ్చతండా వద్ద ప్రభుత్వం భూమిలో కొందరు అక్రమంగా చేపడుతున్న ఇండ్ల నిర్మాణాలను తాసీల్దార్ కిష్టా నాయక్ మంగళవారం నిలిపివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 68లో 2.30కుంటల ప్రభుత్వం భూమిటిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎవరుపడితే వారు రాత్రి వేళల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టడం చట్టవిరుద్ధమన్నారు. ఇకపై ఎవరైనా చేపడితే చట్టారీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పుటికే చేపట్టిన నిర్మాణాలపై కలెక్టర్ తీర్మానం తీసుకుంటారని తెలిపారు. సర్వేచేసి వెంటనే కంచె ఏర్పాటు చేస్తామని తెలిపారు.

అక్రమ నిర్మాణాలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు

మండలంలోని చిన్నదర్పల్లి సమీపంలో ప్రభుత్వం భూమిలో కొంతమంది అక్రమంగా ఇండ్లు నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు, వార్డు కౌన్సిలర్ లతశ్రీ లక్ష్మనాయక్‌తోపాటు కొంతమంది గ్రామస్తులు మంగళవారం ఫిర్యాదు చేశారు. అనుమతిలేని నిర్మాణాలను తొలగించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని కోరారు.

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

భూత్పూర్, సెప్టెంబర్ 10: వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ కోరారు. మంగళవారం పట్టణంలోని కతాల్ ఖాన్, అమిస్తాపూర్‌లోని బోడమోని చెరువు ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, వార్డు ఆఫీసర్లు తదిరులు పాల్గొన్నారు.

విజయోత్సవ సభకు తరలిరావాలి

మరికల్, /ధన్వాడ, సెప్టెంబర్ 10: మరికల్ మండల కేంద్రంలో ఈనెల 21న నిర్వహించే టీఎమ్మార్పీఎస్ విజయోత్సవ సభకు తరలిరావాలని రాష్ట్ర కార్యదర్శి రామస్వామి, జిల్లా అధ్యక్షుడు బాలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలరాజు, మండలాధ్యక్షుడు బాలకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మరికల్ మండలంలోని రాకొండ, ధన్వాడ మండలంలోని మందిపల్లి విజయోత్సవ కరపత్రలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, మండల నాయకులు మాసన్న, రాఘవేందర్, భూపతి, వెంకటస్వామి, మాజీ సర్పంచ్ వెంకటయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

మిడ్జిల్ పాఠశాలలో తనిఖీ

మిడ్జిల్, సెప్టెంబర్ 10: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను డీఈవో రవీందర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులను చదువడం, రాయడం పరీక్షించారు. సులభమైన పద్ధతుల్లో పాఠాలు చెప్పాలన్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని సమయపాలన పాటించని, నిర్లక్ష్యంగా వ్యవహించే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మధ్యాహ్న భోజనం వివరాలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. ఎంఈవో మంజులాదేవి, హెచ్ఎం సరస్వతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పరామర్శించిన ఎమ్మెల్యేలు

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), సెప్టెంబర్ 10: ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఇటీవల మృతిచెందాడు. ఈ సందర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్